# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 26 | పేజీలు: 5 | వెల: రూ.4/- | ఆదివారం 14 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## సొంతింటి కలను కాపాడేందుకు 'ఫండ్'

### కేంద్రానికి సుప్రీం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం) పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది.



# మణిపూర్ ప్రజలకు అండగా ఉంటా

## శాంతితోనే అభివృద్ధి సాధ్యం: ప్రధాని మోదీ

### దేశానికి మణిహారం మణిపూర్
### మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
### రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
### మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ
### శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
### రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ
### మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు

ఇంఫాల్, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం)

మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు. మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపుర్‌లో

..మిగతా 2లో



# కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా సాధించాల్సిందే

### తెలంగాణకు
### 904 టీఎంసీల నీటి వాటాను రాబట్టాల్సిందే
### కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలి
### న్యాయనిపుణులు, అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం)

కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు

..మిగతా 2లో

# ఉప ఎన్నికలకు సిద్దమా రేవంత్?

### పార్టీ మారిన ఎమ్మెల్యేల స్థానాల్లో త్వరలోనే ఉపెన్నికలు
### కాంగ్రెస్ నాయకులు యూరియాను బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటున్నారు
### 563 గ్రూప్-1 ఉద్యోగాలను రూ.1700 కోట్లకు అమ్ముకున్న దొంగలు
### ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం
### ఎవరి అభివృద్ధి కోసం పార్టీ మారినావ్? గద్వాలలో బీఆర్ఎస్ మీటింగ్ జరుగుతుంటే.. ఎక్కడ ఉన్నావ్?
### గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమా! స్వంత అభివృద్ధి కోసమా?
### స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేదాం
### బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ మున్సిపల్ చైర్మన్, ధరూర్ మాజీ జెడ్పీటీసీ

2



సభకు భారీ ర్యాలీతో వస్తున్న సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ మంత్రి కేటీఆర్





# ముదురుతున్న వివాదం

### మంత్రి హెూదాలో రెండు పోస్టులు భర్తీ చేసే స్వేఛ్ఛ లేదా అని కొండా సురేఖ ఫైర్

హైదరాబాద్, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం)

వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో కొండా సురేఖ, నాయిని రాజేందర్ రెడ్డి మధ్య వర్గ విభేదాలు మరింత ముదురుతున్నాయి. పశ్చిమ నియోజకవర్గంలో ఇద్దరు ధర్మకర్తలను కొండా సురేఖ నియమించడంపై ఎమ్మెల్యే నాయిని ఇప్పటికే ఆగ్రహం వ్యక్తం చేయగా.. దానిపై తాజాగా మంత్రి కూడా స్పందించారు. మంత్రి హెూదాలో ఇద్దరు ధర్మకర్తలను భర్తీ చేసే స్వేచ్ఛ లేదా అని ఆమె ప్రశ్నించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నాయిని రాజేందర్ రెడ్డి అదృష్టం కొద్దీ ఎమ్మెల్యేగా గెలిచారని అన్నారు. నాయిని రాజేందర్ రెడ్డిపై తాను వ్యాఖ్యలు చేయదలచుకోలేదని వ్యాఖ్యానించారు. అయినా తనకన్నా ముందు ఎమ్మెల్యే కావాలనుకున్న వ్యక్తి ఇప్పుడు అయ్యాడని విమర్శించారు. దేవాదాయ శాఖ మంత్రి హెూదాలో గుడిలో ఇద్దరు ధర్మకర్తలను భర్తీ చేసే స్వేచ్ఛ తనకు లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆ భర్తీ చేసిన పోస్టులు కూడా అధిష్ఠానం పంపించిన పేర్లే అని ఆమె వివరించారు. నాయిని రాజేందర్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. ఇటీవల వరంగల్ నగరంలోని భద్రకాళి ఆలయ ధర్మకర్తల నియామకంపై వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో దుమారం రేగింది. ఈ విషయంలో కొండా సురేఖపై టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు నాయిని రాజేందర్ రెడ్డి ఫిర్యాదు చేశాడు. అలాగే కొండా సురేఖపై కూడా తీవ్ర విమర్శలు గుప్పించారు. కొండా సురేఖ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే కొనసాగితే నష్టం జరుగతుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా ఆలయ పాలక మండలి సభ్యులను ఎలా నియమిస్తారని అని ఆయన ప్రశ్నించారు. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా అని నిలదీశారు. తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటని ధ్వజమెత్తారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంబిస్తే తాను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికని, తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని హెచ్చరించారు.

# జీఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు




### క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట
### కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు
### 22 తరవాత సిమెంట్, నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల
### భారత ఆర్థికవ్యవస్థ 7.8 శాతం వృద్ధిని సాధించిందన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం)

తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి

..మిగతా 2లో

# కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా సాధించాల్సిందే

మొదటి పేజీ తరువాయి...

చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీ-ఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం -మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ.ఎన్.సి. అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు.



ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకి 512 టీ-ఎంసీలు కట్టబెట్టి, 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు- నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీ-ఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకు పోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీ-ఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థం పెంచుకోవటంతో పాటు- పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు- పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్ ఎదుట వాదనలుగా వినిపించాలని సీఎం ఆదేశించారు. సాగునీటి, తాగునీటి అవసరాలతో పాటు- మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.



మాజీ మంత్రి కేటీఆర్ సభకు హాజరైన అశేష జనవాహిని



సభను ఉద్దేశించి మాట్లాడుతున్న బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

# ఉప ఎన్నికలకు సిద్ధమా రేవంత్?

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం)సీఎం రేవంత్ రెడ్డి నీకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే.. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించాలని, ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు మే సిద్ధం మీరు సిద్ధమా? అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. ప్రజల ఆకాంక్షలను, అభిప్రాయాలను తుంగలో తొక్కి వ్యక్తిగత అవసరాల కోసం పార్టీలను మార్చిన ఎమ్మెల్యేలకు ప్రజల కోర్టులో తగిన తీర్పు తప్పదన్ని కేటీఆర్ స్పష్టం చేశారు. శనివారం గద్వాలలోని సోమనాద్రి స్టేడియంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాసు హన్మంతు నాయుడు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ గర్జన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, ధరూర్ మాజీ జెడ్పీటీసి పద్మా వెంకటేశ్వరరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, నాయకులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన సభలో మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అప్పులు చేయగా రేవంత్ రెడ్డి చేస్తున్న అప్పును ఢిల్లీకి మూటలు కట్టి పంపుతున్నాడని ఆరోపించారు. యూరియా కోసం గంటల తరబడి క్యూలైన్లో నిలబడ్డ ఒక్క బస్తా కూడా దొరకడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కోసం బీఆర్ఎస్ పక్షాల అసెంబ్లీలో పోరాటం చేసినా, రాష్ట్ర వ్యాప్తంగా రైతులు యూరియా కావాలని మొత్తుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయిన లేదని మండిపడ్డారు. "తెలంగాణ ఉద్యమంలో గద్వాల ముందు వరుసలో నిలిచిందని, జోగులాంబ తల్లి ఆశీస్సులతో గద్వాల జిల్లాగా మారిందన్నారు. గద్వాలను జిల్లా కేంద్రంగా మార్చడమే కాకుండా మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, గట్టు లిఫ్ట్ ప్రాజెక్ట్, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని, డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం బాగుపడలేదని, ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. గద్వాల పట్టణంలో కేసీఆర్ ప్రభుత్వంలో కట్టిన డబల్ బెడ్ రూమ్ లను కలర్ మార్చి మూడు రంగులు వేసి ముగ్గురు మంత్రులు ప్రారంభించారని రంగులు మార్చినంత మాత్రాన అవి కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కాకుండా పోదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలలు అయినా ఇప్పటిదాకా నిర్మాణ పనులను కొనసాగించకుండా గట్టు ప్రాజెక్టును ఎండబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగిందో అందరికీ తెలుసు. మళ్లీ యూరియా కష్టాలు, కరెంటు కోతలు మొదలయ్యాయన్నారు. కరోనా సమయంలో కూడా రైతుబంధు, అన్ని సంక్షేమ పథకాలను కష్టకాలంలో కూడా అమలు చేసిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. అసమర్థ కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల నుంచి నిరుద్యోగుల వరకు అన్ని వర్గాలు బాధ పడుతున్నాయని, విద్య నుంచి సంక్షేమం వరకు అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణంగా విఫలమైంది అన్నారు. రాష్ట్రంలో గురుకులాల పరిస్థితి గతంలో ఎట్లా ఉందో, ఇప్పుడెట్లా ఉందో అందరికీ తెలిసిందేనని, కాంగ్రెస్ మోసం తప్ప మరేం చేయలేదు" అని కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆనాడు నేను కాంగ్రెస్లో ఎందుకు చేరతానని కృష్ణమోహన్ రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో గద్వాల ప్రచారానికి వచ్చినప్పుడు, వైఎస్ఆర్ చౌరస్తాలో అవసరమైతే రైలు కింద తలపెట్టి చచ్చిపోతా కానీ కాంగ్రెస్లో చేరనని చెప్పిన ఎమ్మెల్యే బండ్ల ఈరోజు కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరారో నిలదీశారు. ఇవాళ ఎవరి అభివృద్ధి కోసం కాంగ్రెస్లోకి వెళ్లావని కృష్ణమోహన్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమా? నీ సొంత అభివృద్ధి కోసమా? ఎందుకు పార్టీ మారవని నిలదీశారు. ఈ 22 నెలల్లో గద్వాలలో ఏం అభివృద్ధి జరిగిందని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గద్వాలకు కొత్తగా ఒక్క రూపాయి అయినా మంజూరయ్యిందా అని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు అని చెప్పి అరచేతిలో స్వర్గం చూపించారని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నెన్నో మాటలు చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు 10 వేలు ఇస్తున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 15 వేలు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. మరి 15 వేలు వస్తున్నాయా అని ప్రజలను ప్రశ్నించారు. రైతుబంధు 15 వేలు వస్తుందని కృష్ణమోహన్ రెడ్డి పార్టీ మారాడా అని మండిపడ్డారు. కేసీఆర్ 2 వేలు పెన్షన్ ఇస్తే.. నేను రూ.4వేలు ఇస్తానని చెప్పారని తెలిపారు. మరి 4వేల పెన్షన్ వస్తుందని పార్టీ మారాడా అని ప్రశ్నించారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ కింద లక్ష రూపాయలు ఇస్తుంటే, నేను మీద నుంచి తులం బంగారం ఇస్తానని అన్నారని తెలిపారు. మరి తులం బంగారం వస్తుందా అని ప్రశ్నించారు. తులం బంగారం కోసం పార్టీ మారాడా అని ప్రశ్నించారు. ఆడబిడ్డలకు రూ.2500లు ఇస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడని కేటీఆర్ గుర్తుచేశారు. అత్తకు రూ.4వేలు, కోడలికి రూ.2500 ఇస్తానని మాట ఇచ్చారని అన్నారు. ఏ ఆడబిడ్డకు అయినా రూ.2500 వచ్చాయా అని ప్రశ్నించారు. 1.67 కోట్ల మంది రూ.2500 కోసం కళ్లలో ఒత్తులు వేసుకుని చూస్తున్నారని తెలిపారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని గొప్పలు చెప్పారని.. మరి రుణమాఫీ అయ్యిందా అని ప్రశ్నించారు. రుణమాఫీ అయ్యిందని ఎమ్మెల్యే పార్టీ మారాడా అని అడిగారు. ఇప్పుడు మీడియా అడిగితే బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని కృష్ణమోహన్ రెడ్డి చెప్పడం సిగ్గులేని విషయమని మండిపడ్డారు. మరి బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతుంటే.. బీఆర్ఎస్ మీటింగ్ ఇక్కడ అవుతుంటే.. ఎక్కడ ఉన్నావని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి సంకల కృష్ణమోహన్ రెడ్డి ఉన్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి దగ్గర ఉండి.. బీఆర్ఎస్లోనే ఉన్నానని సన్నాయి నొక్కులు నొక్కితే ఎవరు నమ్ముతారని అన్నారు. ఆయనకు సిగ్గులేకపోయినా.. మనకైనా సిగ్గు ఉండాలన్నారు. ఎవరెన్ని ఎత్తుగడలు వేసినా.. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ.. సుప్రీంకోర్టు మాత్రం సీరియస్గా ఉందని అన్నారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయకతప్పదు.. ఉప ఎన్నిక రాక తప్పదని స్పష్టం చేశారు. వచ్చే ఆరు నుంచి 9 నెలల్లో ఇదే గద్వాలలో తిరిగి ఉప ఎన్నిక వస్తుందని కేటీఆర్ తెలిపారు. పార్టీ మారిన ఎమ్మెల్యేకు బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వాలంటే బీఆర్ఎస్ను గెలిపించాలని కోరారు. పెద్దనాయకులు పార్టీని వదిలిపెట్టినప్పటికీ చాలామంది ఇక్కడే ఉన్నారని తెలిపారు. బలమైన సర్పం కూడా చలిచీమల చేతచిక్కి సచ్చినట్లు.. ఇవాళ బలవంతుడిగా కనిపించే ఎమ్మెల్యే గానీ.. కాంగ్రెస్ గానీ.. మీ దెబ్బకు దిగిరాక తప్పదని అన్నారు. గద్వాలలో జోష్ చూస్తుంటే.. ఉప ఎన్నిక రావడం ఖాయం.. అందులో 50 వేల మెజారిటీతో గులాబీ జెండా ఎగరడం ఖాయమని అనిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గద్వాల పురవీధులో భారీ ర్యాలీనిర్వహించారు. అనంతరం భారీ గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు చల్లావెంకట్రామిరెడ్డి, నవీన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, హుజూరాబాద్, ఎమ్మెల్యే పాడికౌసిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్రెడ్డి, అంజయ్యయాదవ్, జైపాల్ యాదవ్, ఆలవెంకటేశ్వర్ రెడ్డి, మాజీ కార్పోరేషన్ చైర్మన్ లు రజినీరెడ్డి, ఆంజనేయగౌడ్, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాసుహన్మంతునాయుడు, కుర్వ విజయ్ కుమార్, నాగర్దొడ్డి వెంకట్రాములు, రాఘవేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు నమస్కరిస్తున్న మాజీ మంత్రి కేటీఆర్



# మణిపూర్ ప్రజలకు అండగా ఉంటా

మొదటి పేజీ తరువాయి...

అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపుర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపుర్ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపుర్లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపుర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్లలో మోదీ పర్యటన సాగనుంది.

# జిఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

మొదటి పేజీ తరువాయి...

కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపుర్లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్పుర్ చేరుకుంటారు.

# విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం దిక్సూచి

### విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం
### ఉన్నతమైన కేరిర్ కి ఒక మార్గదర్శి
### ప్రాథమిక స్థాయి నుండి ఇంటర్ వరకు ప్రతీ పాఠశాల్లో ప్రతీ రోజూ 30 నిముషాలు దిక్సూచి పిరియడ్
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



దిక్సూచి విద్యార్థి హెల్త్ కార్డును ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి

జనగామ, సెప్టెంబర్ 13 ( నమస్తే ఉదయం): విద్య అంటే కేవలం పాఠ్యాంశాల బోధన ఒక్కటే కాదని.. మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్తులో విద్యార్థుల కెరీర్ కి అవసరమయ్యే వివిధ అంశాల్లో పాఠశాల స్థాయి నుండే అవగాహన కల్పిస్తేనే అది సమగ్రమైన విద్య అవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఇందుకు దిక్సూచి అనే కార్యాచరణ ను రూపొందించి... విద్యార్థులకు అవసరమయ్యే వివిధ ప్రాధాన్యాత అంశాల్లో ఉ పాధ్యాయులు శిక్షణ ఇస్తున్నరన్నారు .ప్రాథమిక స్థాయి నుండి ఇంటర్ వరకు విద్యార్థులకు, ప్రతీ రోజు ఒక్కో టాపిక్ పైన అర్ధ గంట సేపు ఈ దిక్సూచి పిరియడ్ లో ఉ పాధ్యాయులు విద్యార్థులకు అవగహన కల్పిస్తున్నరన్నారు. దిక్సూచి లో పొందుపరిచిన అంశాల వివరాలు కలెక్టర్ మాటల్లోనే... విద్యార్థులకు భవిష్యత్తు లో ఉపయోగపడే నైపుణ్యాలను చిన్నప్పటి నుంచే పరిచయం చేస్తేనే అది నిజమైన విద్య అవుతుంది అందుకే "దిక్సూచి" కార్యక్రమాన్ని రూపొందించి దీని ద్వారా విద్యార్థుల కేరిర్ కి అవసరమైన అనేక రంగాలపై అవగాహన కల్పిస్తున్నాం.విద్యా , జ్ఞాన నైపుణ్యాలు లో భాగంగా.. చదవడం, రాయడం, కమ్యూనికేషన్, అంకెల అవగాహన, తార్కిక ఆలోచన, మాట్లాడే ఇంగ్లీష్, సాధారణ జ్ఞానం, శాస్త్రీయ ఆలోచన, ప్రయోగాలు, సృజనాత్మక ఆవిష్కరణలు. వ్యక్తిగత అభివృద్ధి నైపుణ్యాలు (పిడిఎస్) స్వీయ అవగాహన, క్రమశిక్షణ, బాధ్యత, భావోద్వేగ నియంత్రణ, సమయపాలన, లక్ష్య నిర్ధారణ, ప్రేరణ, సరైన నిర్ణయాలు తీసుకోవడం. పౌర ఉ నైతిక నైపుణ్యాలు (సిఈఎస్) నిజాయితీ, నైతిక విలువలు, వైవిధ్యం గౌరవించడం, పర్యావరణ పరిరక్షణ, సమాజ సేవ, మానవహక్కుల అవగాహన, డిజిటల్ భద్రత. సామాజిక నైపుణ్యాలు (ఎస్ఐఎస్) సరైన కమ్యూనికేషన్, శ్రద్ధగా వినడం, జట్టు కృషి, నాయకత్వం, ప్రజా ప్రసంగం, సహకారం. కెరీర్ ఉ వృత్తి నైపుణ్యాలు (సిపిఎస్) సమస్యల పరిష్కారం, ప్రాజెక్ట్ నిర్వహణ, వ్యాపార చైతన్యం, డబ్బు వినియోగం, పొదుపు.శారీరక ఆరోగ్య నైపుణ్యాలు (పిడబ్ల్యూఎస్) వ్యాయామం, క్రీడలు, ఆరోగ్య సంరక్షణ, సరైన ఆహారం, పరిశుభ్రత, యోగా, ధ్యానం, ప్రథమ చికిత్స.సృజనాత్మకత ఉ ఆవిష్కరణలు (సిఐఎస్) కళలు, సంగీతం, నాటకం, కథ చెప్పడం, సృజనాత్మక రచన, కొత్త ఆలోచనలు, మీడియా ఉ కంటెంట్ సృష్టి. సాంకేతిక ఉ ఆధునిక నైపుణ్యాలు (టిటిఎస్) కంప్యూటర్, కోడింగ్, డేటా విశ్లేషణ, కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత మొదలగు అంశాల పైన ఉ పాధ్యాయులు విద్యార్థులకు మెలుకువలు నేర్పిస్తున్నారన్నారు. దిక్సూచి కోసం ప్రత్యేకంగా ఆన్లైన్ వేదిక ను కూడా రూపొందించామని, దాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు 8 అంశాల పైన వివరనాత్మక పరిజ్ఞానాన్ని( వీడియో, ఆడియో, పిడిఎఫ్) పెంపొందించుకోవచ్చన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం దిక్సూచి లాంటి ఒక మార్గదర్శకాన్ని రూపొందించి.. ప్రతిరోజు దానికోసం ప్రత్యేకంగా ఒక పిరియడ్ని కేటాయించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపడేలా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.




## 15న మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో
# వందే భారత్ రైలు ప్రారంభం

### మంచిర్యాల చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవేందర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం) : కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 15న మంచిర్యాల రైల్వే స్టేషన్ లో కేంద్ర హోమ్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా వందే భారత్ రైలు ప్రారంభించడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ మంచిర్యాల చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవేందర్ శనివారం ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 15న ఉదయం 8.15 గంటలకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ 20101 నాగ్ పూర్ - సికింద్రాబాద్ రైలును జెండా ఊపి ప్రారంభించడం జరుగుతుందని, అధికారులు, ప్రజలు హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# అశోక్ వేములకు ఘన సన్మానం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం) : జిల్లా కేంద్రంలోని జన్మభూమి నగర్ లో అమేజింగ్ స్టార్ అశోక్ వేముల ని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ... ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎఫ్టిపిసి ఇండియా వివిధ రంగాలలో కృషి చేసిన అశోక్ వేముల ను సెప్టెంబర్ 19న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా గ్రేటర్ ఎక్సెన్సీ అవార్డు అందుకోబోతున్నా సందర్భంగా అశోక్ వేముల కు బీసీ సమాజం పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. అశోక్ వేముల అనేక షార్ట్ ఫిలిమ్స్ సాంగ్స్ లలో తన ప్రతిభను కనబరిచి ప్రేక్షకుల మన్ననలు అందుకుంటున్న శుభ సందర్భంగా ఆయనకి ఈ అవార్డు రావడం గర్వకారణంగా ఉందని అన్నారు. అశోక్ వేముల రానున్న రోజుల్లో ఫిలిం ఇండస్ట్రీలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, గజ్జెల్లి ఎంకన్న, చెలిమెల అంజన్న, అంకం సతీష్, ఆరెంధుల రాజేశం, అఫ్రోజ్, నేరటి శంకరన్న, సత్యనారాయణ, ప్రభు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## కుంటలో పడి
# తల్లీ ముగ్గురు పిల్లల దుర్మరణం

### కుమ్రం భీమ్ జిల్లాలో విషాదం

**కొమురంభీం, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం)**

వాంకిడి మండలం డాబా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ నీటిగుంతలో పడి తల్లి, ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతిచెందిన వారిని మోర్లే బుజ్జి బాయి (35) , మోర్లే గన్ను(12) , వాడే మహేశ్వరీ(9) , అదే శశిక(9) గా గుర్తించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుకొని, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. మోర్లే బుజ్జి బాయి అనే మహిళ పొలం వద్ద పనిచేస్తున్న సమయంలో నీటి కోసం ముగ్గురు పిల్లలు కుంటలో దిగారు. కుంటలో లోతు ఎక్కువగా ఉండటంతో.. చిన్నారులు నీటిలో మునిగిపోయారు. అది గమనించిన మహిళ చిన్నారులను రక్షించేందుకు నీటిగుంతలోకి దిగింది. గుంతలో నీరు, బురద ఎక్కువగా ఉండటంతో నలుగురు నీటిగుంతలోనే చిక్కుకుని మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## బోరవెల్లి రాఘవాచార్యులుకి
# శ్రీమాన్ గోవర్ధన దేశికాచార్యుల పురస్కారం

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం) బోరవెల్లి రాఘవాచార్యులు కి శ్రీమాన్ గోవర్ధన దేశికాచార్యుల పురస్కారం లభించింది. జిల్లాలో ధరూరు మండలంలో మండలంలోని చిన్ని పాడు ఉపాధ్యాయునిగా రాఘవాచార్యులు సేవలందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి గతంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర శ్రీ వైష్ణవ సేవా సంఘం ప్రతిభా పురస్కారాలు ప్రకటించారు. అందులో భాగంగా గోవర్ధన దేశికాచార్యుల స్మారక దేశి కోత్తమ పురస్కారాన్ని ఈ సంవత్సరం బోరవెల్లి రాఘవాచార్య కి ఏ.వి. ఎల్ .ఎన్ చార్యులు అధ్యక్షులు దరిపల్లి వెంకటరమణ చారిలు ప్రధాన కార్యదర్శి శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ అహోబిల స్వామి చేతుల మీదుగా ఎల్బీనగర్ హైదరాబాదులోఅందుకున్నారు. ఈ సందర్భంగా గద్వాల ఉపాధ్యాయ బృందం రాజశేఖర్ రమణా సార్ అధ్యాపకులు పవన్ కుమార్, బాలకృష్ణ, సుతారి గోపి, రవిశంకర్ తదితరులు అభినందనలు తెలిపారు

# అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం): రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. శనివారం జిల్లాలోని చెన్నూరు మున్సిపల్ పరిధిలో రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూరు మండల తహసిల్దార్ మల్లికార్జున లతో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూరు మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులోని పోలబోయిన రమేష్ ఇంటి నుండి పోలోజి సత్యం ఇంటి వరకు అంచనా విలువ 6 లక్షల 80 వేల రూపాయల డిఎంఎఫ్టి నిధులతో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా పథకాలతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూరు మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్ ను పరిశీలించారు. 2027 లో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. పుష్కర ఘాట్ ప్రాంతంలో త్రాగునీరు, పారిశుధ్యం, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర వైద్య సేవలు ఇతర అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు పుష్కర ఘాట్ వరకు వెళ్లేందుకు ప్రత్యేక ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇతరులు ఎవరైనా వాహన పార్కింగ్ ప్రాంతంలో వాహనాలు నిలిపి నడక ద్వారా పుష్కర ఘాట్ కు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పుష్కరాల నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి వివేక్



గోదావరి పుష్కర ఘాట్ ను సందర్శించిన మంత్రి వివేక్

# జాతీయ లోక్ అదాలత్‌లో 6257 కేసులు పరిష్కారం

## క్రిమినల్ కేసులు 5778.. ప్రీ లిటిగేషన్ కేసు లు 461,

## సివిల్ కేసులు 10.. ఆక్సిడెంట్ కేసులు 8

## కక్షి దారులకు 94,59,667 చెల్లింపులు

## మొత్తం ప్రక్రియను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ



జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కారించుకున్న కక్షిదారులకు క్లియరెన్స్ ఇస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ



జాతీయ లోక్ అదాలత్ లో కక్ష దారులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత భోజనాలు పెడుతున్న సీనియర్ సివిల్ జడ్జ్ విక్రమ్

జనగామ, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం): జిల్లా న్యాయ సేవధికారి సంస్థ చైర్పర్సన్ ,ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ ఆధ్వర్యంలో జనగాం జిల్లా కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలకు నిర్వహించారు.. ఈ లోక్ అదాలత్ లో 6 బెంచ్ లను ఏర్పాటు చేసారు..మొదటి బెంచ్ కి ప్రధాని న్యాయమూర్తి బి.ప్రతిమ, మెంబర్ గా అడ్వకేట్ బి సంగీత . రెండవ బెంచ్ కి జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్, మెంబర్ గా అడ్వకేట్ రెడ్డబోయిన రాజు. మూడవ బెంచ్ కి ఈ. సుచరిత సీనియర్ సివిల్ జడ్జ్, మెంబర్ గా అడ్వకేట్ కే.పుష్ప. నాలుగవ బెంచ్ కి కుమారి జి. శశి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మెంబర్ గా అడ్వకేట్ కుమారి ఈ.జోష్ణ . ఐదవ బెంచ్ కి కుమారి కే. సందీప అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, మెంబర్ గా అడ్వకేట్ జి రేఖ. ఆరవ బెంచ్ కి డి వెంకట్రాం నరసయ్య స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ . ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ, మోటార్ యాక్సిడెంట్ కేసులో(ఎంవిఓపి) కక్ష దారులకు 2,30,000 అవార్డును ఇవ్వటం జరిగినది ఈ సందర్భంగా కక్ష దారు డు కే మహేష ఆనందం వ్యక్తం చేశాడు మరియొక ఎంవిఓపి కేసులో ఎం వీరస్వామి కి 7,25.000 అవార్డు అందజేశారు. ఉదయం బ్యాంకు వారితో బిఎస్ఎన్ఎల్ వారితో మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి విక్రమ్, సీనియర్ సివిల్ జడ్జ్ ఈ. సుచరిత, వెస్ట్ జోన్ డిసిపి బి. రాజమహేంద్ర నాయక్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దండ బోయిన హరిప్రసాద్ యాదవ్, కక్ష దారులు పాల్గొన్నారు. వీరి సమక్షంలో కొన్ని బ్యాంక్ ప్రీ లిటిగేషన్ కేసులు సెటిల్ చేసారు. అవార్డు ప్రదానంచేసారు, మధ్యాహ్నం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆదేశానుసారం జాతీయ లోక్ అదాలత్ కి వచ్చిన కక్ష దారులు అందరికీ మధ్యాహ్నం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ మరియు లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత భోజనం వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బి. దయాకర్ రెడ్డి అడ్వకేట్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ మెంబర్స్ , కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, బాబురావు, సతీష్, డాక్టర్ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సివిల్ ,క్రిమినల్, మోటార్ ఆక్సిడెంట్ ,ఎలక్ట్రిసిటీ, ట్రాఫిక్, ఫ్యామిలీ కేసులు మొదలగు అన్ని రకాల కేసులను పరిష్కరించడం జరిగినది. మొత్తం సివిల్ కేసు లు 10 మోటార్ యాక్సిడెంట్ కేసులు 8,అమౌంట్ 39 లక్షల 30 వేల రూపాయలు, క్రిమినల్ కేసు లు 5778 ప్రీ లిటిగేషన్ కేసు లు 461, మొత్తం కేసులో పరిష్కరించబడినవి 6257 టోటల్ అమౌంట్ 94,59,667 రూపాయలు ఈ కార్యక్రమం అనంతరము సాయంత్రం ఐదు గంటలకు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ పరిష్కరించుకున్న కక్ష దారులు అందరికీ పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.



# స్వచ్ వాయు దివాస్ వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో స్వచ్ వాయు దివాస్, వన మహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా దేవాలయంలో సుదర్శన హెూమం లో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో స్వచ్ వాయు దివాస్, వన మహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా సెవెన్ హిల్స్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వచ్చిన భక్తులకు తులసి, మారేడు, మునగ, మెహందీ, రాణపాల, బంతి, మందారం తదితర మొక్కలను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి హార్టికల్చర్ విభాగం దాసు, వారి సిబ్బంది, నాయకులు, భక్తులు, డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే సహించేది లేదు

## అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం)శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పంచమి కాలనీలో సుమారు రూ. 40 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును పూర్తిస్థాయిలో లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గణేషన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్జరీ డాక్యుమెంట్లతో ప్లాట్ కబ్జాకు యత్నం

## ఇద్దరు నిందితుల అరెస్టు

బుద్వేల్, సెప్టెంబరు 13 (నమస్తే ఉదయం): ఫోర్జరీ పత్రాలతో నకిలీ ఓనర్ ను సృష్టించి ప్లాట్ ను కబ్జా చేయడానికి ప్రయత్నించిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు. బుద్వేల్ సర్వేనెంబర్ 95లో 257 చదరపు గజాల విస్తీర్ణంలో ప్లాట్ నెంబర్ 520ను ఆయేషా సుల్తానా కొనుగోలు చేసింది. 2019 అక్టోబరు 10న ఆమె మరణించింది. ములుగు లో ప్రభుత్వ ఉ ద్యోగం చేస్తున్న నవీదుల్ హఫీజ్ (53) కు ఆ ప్లాట్ పై కన్ను పడింది. సుల్తానా పేరుతో ఉన్న మరో మహిళ ను అసలు యజమానిగా నబ్ రిజిస్ట్రార్ ను నమ్మించి ఉబైద్ బిన్ మహ్మద్ (51) కు రూ. 28.26లక్షలకు ఏజీపీఏ డాక్యుమెంట్ నెంబర్ 1045/2023 చేశారు. ఈ కేసులో నకిలీ పత్రాలతో పాటు ను కబ్జా చేసి విక్రయించిన నవీధుల్ హఫీజ్, ఉబేద్ బిన్ మహ్మద్ లను రాజేంద్రనగర్ పోలీసులు ఆరెస్ చేసి రిమాండ్ కు తరలించారు.

# హైదర్‌గూడ జనప్రియ అపార్ట్మెంట్ నాలుగో అంతస్థుపై నుంచి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య

బుద్వేల్, సెప్టెంబరు 13 (నమస్తే ఉదయం): తాను నివసిస్తున్న నాలుగంతస్థుల భవనంపై నుంచి పడి ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. వివరాలను రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో వెల్లడిం చారు. హైదర్ గూడ జనప్రియ అపార్ట్మెంట్ నాలుగో అంతస్థులో మాదవరెడ్డి కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్నారు. అతని కుమారుడు రోహిత్ (35) టీసీఎస్ లో ఉద్యోగు చేస్తున్నాడు. అతనికి భార్య, ఐదు సంవత్సరాల కుమార్తె ఉంది. శుక్రవారం సాయంత్రం ఉద్యోగం నుంచి వచ్చిన రోహిత్ ఇంట్లోనే ఉన్నాడు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో నాలుగవ అంతస్థు నుంచి క్రిందికి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. కుటుంబ సభ్యులు ఎవరిపై అనుమానాలు వ్యక్తం చేయలేదు. కేసు నమోదు చేసుకుని విచారణ చేసు బిన్నట్లు ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు.

# నేడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేపట్టనున్న పాదయాత్రకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో ధరలు రావాలి: యుగంధర్ రెడ్డి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం చేపట్టనున్న పాదయాత్రను పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజా పాలనలో ప్రజలను భాగస్వాములను చేస్తూ సంక్షేమ పథకాలు చేరవేస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పాలనను మరింత పటిష్టం చేసేందుకు నేడు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు బాలానగర్ డివిజన్ లోని దిల్ సుక్ నగర్ లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాదయాత్ర నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన యువజన విభాగం, మహిళా విభాగం, కార్మిక విభాగం, విద్యార్థి విభాగం తదితర విభాగాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు హాజరు కావలని ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి కోరారు.



# ఫతేనగర్ డివిజన్‌లో స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్


కూకట్‌పల్లి, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పర్యటనలో భాగంగా దీన్ దయాల్ నగర్ కాలనీలో టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ దీన్ దయాల్ నగర్ లో గత కొన్ని నెలలుగా రోడ్డు, డ్రైనేజ్ పైపులు వేయలేదని వాటి వల్ల బస్తీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని బండి రమేష్ దృష్టికి తీసుకురాగా వెంటనే సిబ్బంది, జిహెచ్ఎంసి ఈ ఈ ఫోన్ చేసి మాట్లాడారు. రెండు మూడు రోజుల్లో రోడ్డు వేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. అందులో భాగంగా గతంలో దీన్ దయాల్ నగర్ కాలనీ లో దుర్గామాత అమ్మవారి గుడి ప్రతిష్టకు బండి రమేష్ సందర్శించి 50 వేల రూపాయలు అమ్మవారి గుడికి ఇస్తానని మాట ఇచ్చారు. బస్తీకి వచ్చిన సందర్భంగా బస్తి ఆలయ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి కి 50 వేల రూపాయల చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, సాయిల్ యాదవ్, కార్యదర్శి హరి ప్రసాద్ నాయుడు, కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, దుర్గయ్య, అశోక్ కుమార్, నాగరాజ్, నరసింహ యాదవ్, మాన య్య, రాములు, మీనా, కుర్మయ్య, జగదీష్, ఆయాజ్, హమీద్, వరహాల స్వామి తదితరులు పాల్గొన్నారు.




బైబిల్ సందేశాలను వివరిస్తున్న రెవరెండ్ జాన్సన్ సామ్యూల్

# ఘనంగా ఎలోహిమ్ గాస్పెల్ చర్చి 29వ వార్షికోత్సవాలు

## బైబిల్ సందేశాలను అందచేసిన జే సీ బీ ఎన్ మినిస్ట్రీస్ కు చెందిన రెవరెండ్ జాన్సన్ సామ్యూల్



రెవరెండ్ జాన్సన్ సామ్యూల్ ను సన్మానిస్తున్న రెవరెండ్ సీ హెచ్ సునీల్ సామ్యూల్, సిస్టర్ కస్తూరి ప్రసన్న

బుద్వేల్, సెప్టెంబరు 13 (నమస్తే ఉదయం) మైలార్ దేవుపల్లి డివిజన్ దుర్గానగర్ లో గల ఎలోహిమ్ గాస్పెల్ చర్చి 29వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. చర్చి పాస్టర్ రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, సిస్టర్ కస్తూరి ప్రసన్నల అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ వేడుకలలో జేసీబీఎన్ మినిస్ట్రీస్ కు చెందిన రెవరెండ్ కె. జాన్సన్ సామ్యూల్ బైబిల్ సందేశాలను అందజేశారు. దేవుడు ఎలోహిమ్ గాస్పెల్ చర్చిని రాబోయే రోజులలో గొప్పగా దీవిస్తాడని, అందుకోసం సంఘ సభ్యులు కలసి ఐక్యంగా ప్రార్థన చేయాలన్నారు. దేవుని కోసం ఆయన సంఘం కోసం కష్టపడి పనిచేయాలన్నారు. 29 సంవత్సరాల క్రితం దేవుడు ఏ ఉద్దేశ్యంతో దుర్గానగర్ లో ఎలోహిమ్ చర్చి ని స్థాపించారో.. అ ఉద్దేశ్యాన్ని నెరవేరుస్తాడన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం ఏలోహిం కాలనీ గా అభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే సంవత్సరం చర్చ్ 30 వ వార్షికోత్సవం వేడుకలను పై అంతస్తు లో చేసుకుంటారన్నారు. రాజేం ద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ కె. సుందర్ పాల్ మాట్లాడుతూ, దుర్గానగర్ లోని ఎలోహిమ్ గాస్పెల్ చర్చి పాస్టర్ గా పనిచేస్తున్న రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ కుటుంబం మొత్తం దేవుని సేవలో ఉన్నారని, వారికి సంఘ సభ్యులు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సంఘ కాపరి రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ మాట్లాడుతూ, 29 సంవత్సరాలుగా సంఘ పెద్దలు, విశ్వాసుల సహకారంతో చర్చి నడపడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో మరింత విశ్వాసంతో దేవుని సేవ చేయడానికి కృషి చేస్తానన్నారు. ఇప్పటివరకు 307 మందికి ఎలోహిమ్ చర్చి ఆధ్వర్యంలో బాప్తిస్మాలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. బైబిల్ సందేశాలను అందజేసిన రెవరెండ్ కె. జాన్సన్ సామ్యూల్ తో పాటు పాస్టర్లను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్లు బట్టు శ్రీకాం త్, పాస్టర్ ప్రణీత్ బాబు, సిస్టర్ లీనా కుమారి, సిస్టర్ స్పందన, సిస్టర్ లిల్లిగ్రేస్, సిస్టర్ బట్టు ప్రవీణ, సిస్టర్ సుమతీ, బ్రదర్ ఎస్ యేసు, బ్రదర్ ఎం సింహా చలం, బ్రదర్ రాజేష్, బ్రదర్ ఎస్ భాస్కర్, బ్రదర్ విక్టర్, బ్రదర్ ఇమ్మానుయేల్, బ్రదర్ డానియల్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



భారత రాజ్యాంగం దళిత క్రైస్తవులు సదస్సులో మాట్లాడుతున్న దళిత్ సాలిడారిటీ మూవ్మెంట్ (డిఎస్ఎం) అధ్యక్షుడు వలిగొండ విజయరాజు

# ఐక్య ఉద్యమాల ద్వారానే దళిత క్రైస్తవులకు న్యాయం

## డిఎస్ఎం అధ్యక్షుడు వలిగొండ విజయరాజు

జనగామ, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం)ఎస్సీ రిజర్వేషన్ కోసం దళిత క్రైస్తవులు ఐక్య ఉద్యమం చేయాలని దళిత్ సాలిడారిటీ మూవ్మెంట్ (డిఎస్ఎం) అధ్యక్షుడు వలిగొండ విజయరాజు పిలుపు నిచ్చారు. శనివారం చేర్యాలలో గిఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం - దళిత క్రైస్తవులు అనే అంశం పై కర్రె నవజీవన్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వక్త వలిగొండ విజయరాజు పాల్గొని మాట్లాడుతూ భారతదేశ రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా దళిత క్రైస్తవులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో సిక్కులు, బౌద్ధులు ఉద్యమించి సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ స్ఫూర్తితో భారతదేశంలో దళిత క్రైస్తవులు సాధించుకోలేక పోవడం బాధకారమన్నారు. మతాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించి తమ హక్కులను సాధించుకోవాలని కోరారు. దళిత సాలిడారిటీ మూవ్మెంట్ అందుకోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సదస్సులో అతిధిగా పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్య నతానియేలు మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం క్రైస్తవులు రాజకీయా ల్లో క్రియా శీలకంగా ముందుండాలని పిలుపు నిచ్చారు. గిఫ్ట్ సొసైటీ అధ్యక్షుడు పి.డేవిడ్ మాట్లాడుతూ క్రైస్తవ యువకులు రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉ ండాలని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్ఎం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిఎచ్.శ్యామ్ మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగం మీద డిఎస్ఎం ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులు పి.జితేందర్ మాట్లాడుతూ... జనగామ నియోజకవర్గంలో డిఎస్ఎంను గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బక్క ఎలియా, దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి కె.అన్నమ్మ, ఎ.ఆశీర్వాదం, ఎ.ప్రభాకర్, డాక్టర్ క్రిస్టాఫర్, జంగా శ్రీకాంత్, శేఖర్, జాకబ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం

## తెలంగాణ సాయుధ పోరాటంలో4500 మంది అమరులైనారు

## సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి

## షేక్ బందగి స్తూపం వద్ద తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు



తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా షేక్ బందగి స్తూపం వద్ద సిపిఐపార్టీ ఆధ్వర్యంలో అమరవీరులకు జోహార్లు అర్పిస్తున్న దృశ్యం

జనగామ, సెప్టెంబర్ 13( నమస్తే ఉ దయం: జిల్లాలోని దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామంలోని తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు షేక్ బంధజి స్థూపం వద్ద తెలంగాణ వారోత్సవాలను సిపిఐ పార్టీ జనగామ జిల్లా ఆధ్వర్యంలో మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య అధ్యక్షతన శనివారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం బిజెపి వక్రీకస్తుందని అన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. నాడు 4500 మంది అమరులైనరన్నారు. వారిని స్మరించుకుంటూ సెప్టెంబర్ 17 హైదరాబాదులో బహిరంగ నిర్వహిస్తున్నామన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో జనగామ ప్రాంతం ఎంతోమంది అమరవీరుల అందించింది అన్నారు. కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అమరత్వంతో సాయుధ పోరాటం మలుపు తీగిందని 3లక్షలాది ఎకరాల భూములు పంచుకొని,5వేల గ్రామ రాజ్యాలు ఏర్పరచుకొన్నరన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది అమరులైనారన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. రాజారెడ్డి సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి, జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్,పాతూరి సుగుణమ్మ రాష్ట్ర సమితి సభ్యులు,దేవరుప్పులమండల ఇంచార్జ్ చొప్పరి సోమయ్య, రైతు సంఘం నాయకులు బిల్లా తిరుపతి రెడ్డి, బెజిగం ఎల్లయ్య, ఏఐటీయూసీ యాకుబ్, శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ సభ్యులు మోత్కూపల్లి సుజిత్, మామిడాల ప్రశాంత్, జిల్లా సమితి సభ్యులు కావాటి యాదగిరి, రావుల సదానందం,ఏఐటీయూసీ, దేవరుప్పుల మండల హమాలి కార్మిక సంఘం అధ్యక్షుడు గోడిశాల శ్రీనివాస్ కారు పోతుల శ్రీనివాస్ హమాలి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థ ప్రయోజనాల కోసమే పార్టీలు మారుతున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

## రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి

### దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి..ఎన్నికలకు రావాలి



మీడియాతో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్,సెప్టెంబర్13(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నట్టు చెప్తున్నా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభివృద్ధి సాధించింది శూన్యమేనని,వ్యక్తిగత ప్రయోజనాల కోసమే టిడిపి నుండి టిఆర్ఎస్, టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లోకి పార్టీ మారి ప్రజలను మోసం చేస్తున్నారని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ భారత్ రాష్ట్ర సమితి ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి ఆరోపించారు. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కు రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి సవాల్ విసిరారు.శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పి.కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ బీఫాంపై ఎమ్మెల్యేలగా టి.ప్రకాష్ గౌడ్ గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరి మళ్లీ నేను పార్టీ మారలేదంటూ బుకాయిస్తున్నారని విమర్శించారు.మీకు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బై ఎలక్షన్కు రావాలని సవాల్ విసిరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన రోజే ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారని గుర్తుంచుకోవాలన్నారు.పార్టీ మారలేదని చెప్తున్న మీరు బీఆర్ఎస్ కార్యక్రమాలకు ఎందుకు హాజరుకావడం లేదో చెప్పాలని ప్రశ్నించారు.పార్టీ మారిన తరువాత కనీసం ప్రజల్లో తిరిగే ముఖం కూడా లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు.దమ్ముంటే పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని మరోసారి డిమాండ్ చేశారు. మిమ్మల్ని గెలిపించిన నాయకులు,కార్యకర్తలకు చెప్పకుండా దొంగ చాటుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న మీరు నీతులు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు.నమ్మిన వారి ఆత్మ గౌరవాన్ని పార్టీ కార్యకర్తల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీకి తాకట్టు పెట్టావని అన్నారు.ఫిరాయింపుకు పాల్పడిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పై శాసనసభ స్పీకర్ తక్షణమే అనర్హత వేటు వేయాలని ఆయన స్పష్టం చేశారు.ఎమ్మెల్యే ప్రజల కోసం కాకుండా,తమ సొంత లాభం కోసమే కాంగ్రెస్ లోకి వెళ్లారని పి.కార్తీక్ రెడ్డి ఆరోపించారు.సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే,ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

# నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్‌గిరి, సెప్టెంబర్ 13(నమస్తే ఉదయం) నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన. మల్కాజ్‌గిరి నియోజకవర్గ మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, షఫీ నగర్‌లో రూ. 28 లక్షల వ్యయంతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులకు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అదే విధంగా, మౌలాలి డివిజన్ పరిధిలోని షాదుల్లా నగర్‌లో రూ. 27 లక్షల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్ పనులకు మర్రి రాజశేఖర్ రెడ్డి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల నిత్యజీవితంలో అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉంది. మల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం" అని పేర్కొన్నారు.మరిన్ని అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మధురిమ,స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ అమీనుద్దీన్, మేకల రాము యాదవ్,సత్యనారాయణ, ఉస్మాన్,వంశీ ముదిరాజ్, ఆది నారాయణ, మారుతి ప్రసాద్,సంతోష్ గుప్త, హేమంత్ పటేల్,నవాబ్, దినేష్,మురళి నాయుడు, గణేష్,ఉష శ్రీ , గాయత్రీ,నాయకులు, మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటున్న కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు

# కాలనీలో జరిగిన అవినీతిని నిలదీస్తే దాడి.!

## మణికొండలో ఓ కాలనీ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించిన వ్యక్తిపై దాడి చేసిన మాజీ కౌన్సిలర్

### రసాభాసగా కాలనీ సర్వసభ్య సమావేశం..

మణికొండ,సెప్టెంబర్13 (నమస్తే ఉదయం) మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఓ కాలనీ సర్వసభ్య సమావేశం రణరంగాన్ని తలపించింది. అక్రమాలు,అవినీతిని ప్రశ్నించినందుకు ఓ మాజీ కౌన్సిలర్ పట్టపగలే వీరంగం సృష్టించారు.సభ్యుల ముందే ఓకాలనీ వాసిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడి పిడిగుద్దుల వర్షం కురిపించారు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే.. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది.అసోసియేషన్ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఒక్క సమావేశం నిర్వహించలేదని,సుమారు రూ.2 కోట్లు వసూలు చేసి అక్రమాలకు పాల్పడ్డారని అధ్యక్షుడు ఉపేంద్రరెడ్డి,ఇతర సభ్యులను కొందరు కాలనీవాసులు నిలదీశారు.దీంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.ఈ క్రమంలో మాజీ కౌన్సిలర్ పద్మరావు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. వేదికపై నుంచి దూకి,అవినీతిపై గళమెత్తిన రాజ్ కుమార్ అనే వ్యక్తిపై బూతులు తిడుతూ దాడికి తెగబడ్డారు.తన చేతికి ఉన్న కడియంతో రాజ్ కుమార్ తలపై బలంగా కొట్టడంతో అతనికి తీవ్ర రక్తస్రావమైంది.అడ్డువచ్చిన వారిని సైతం తోసివేస్తూ పద్మరావు,అతని అనుచరులు సుమారు పది మంది పిడిగుద్దులు కురిపించారు.మరికొందరు కర్రలతో వచ్చి భయానక వాతావరణం సృష్టించారని బాధితులు ఆరోపిస్తున్నారు.అసోసియేషన్ పేరుతో కొందరు పెద్దలు బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని కాలనీవాసులు వాపోతున్నారు.ఈ దాడి ఘటనతో అసోసియేషన్ రెండుగా చీలిపోయింది. తమకు న్యాయం చేయాలని,అసోసియేషన్ అక్రమాలపై విచారణ జరిపి,దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనతో కాలనీలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.




లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తులు

# సామాన్యుల పాలిట వరం..లోక్ అదాలత్

## న్యాయమూర్తి రాధిక

### లోక్ అదాలత్‌లతో అప్పీలులేని పరిష్కారం

### ఇరువర్గాల అంగీకారంతోనే శాశ్వత పరిష్కారాలు

### జాతీయ లోక్ అదాలత్ లో 2,651 కేసుల పరిష్కారం

రాజేంద్రనగర్,సెప్టెంబర్13(నమస్తే ఉదయం) కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు జాతీయ లోక్ అదాలత్‌లు ఉపయోగపడుతాయని రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రాధిక సూచించారు.శనివారం రాజేంద్రనగర్ లో జాతీయ లోక్అదాలత్ కార్యక్రమాన్ని కోర్టు ఆవరణలో నిర్వహించారు.లోక్ అదాలత్ లో మొత్తం 2,651 కేసులను పరిష్కరించారు.అందులో రాజీపడిన కేసులు193,అడ్మిషన్ కేసులు 414,డంకన్ డ్రైవ్ కేసులు1740,విద్యుత్ చౌర్యం కేసులు173,ఇ-పెట్టి కేసులు 131లను పరిష్కరించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి రాధిక మాట్లాడుతూ...సత్వర న్యాయానికి లోక్ అదాలత్‌లు ఎంతో ఉపయోగపడతాయని,న్యాయవాదుల సలహాలు పాటించి న్యాయం పొందాలన్నారు.పరిష్కరించ దగిన కేసులను ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉంచకుండా ఇరువర్గాలు పరస్పర అవగాహనతో ముందుకొస్తే లోక్ అదాలత్ ద్వారా కేసులు వెంటనే పరిష్కారం అవుతుందని తెలిపారు.కేసుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులు,పోలీసులు, న్యాయవాదులను ఆమె అభినందించారు. కక్షిదారులు కేసుల నుంచి విముక్తి కావడానికి ఈ లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో 11వ అదనపు న్యాయమూర్తి నీలిమ, 13 వ అదనపు న్యాయమూర్తి నిష్క పాత్రుడు, అదనపు న్యాయమూర్తులు నరేష్,రత్నకుమారి, స్పెషల్ కోర్టు న్యాయమూర్తి శోభ,ఏపీపీ ప్రవీణ్ నాయక్, సంగీత,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాసోజు యాదగిరి,కార్యదర్శి బందయ్య, లోక్అదాలత్ సభ్యులు వెంకట్ రెడ్డి,సుదర్శన్, ప్రవీణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,సుజాత, వరప్రసాద్, శ్రీనివాసులు, ్ణనేశ్వర్ చారి,తలారి శ్రీశైలం,కోర్టు సిబ్బంది సత్యనారాయణ,రవీందర్, వెంకటరంగారెడ్డి,నరేష్ గౌడ్,సంబంధిత ఠాణాల ఎస్. హెచ్.ఓలు,సిబ్బంది,బార్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



వివిధ పార్టీ నాయకులకు పార్టీ కండువా తప్పి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

# రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 139(నమస్తే ఉదయం) తెలంగాణ ఉద్యమ నేత, మాజీ సీఎం కెసిఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో భారత్ రాష్ట్ర సమితి అధికారంలోకి రావటం ఖాయమని మల్కాజిగిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గం పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో ప్రముఖ పార్టీలైన కాంగ్రెస్ , బీజేపీ నుంచి పలువురు నాయకులు బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీలో చేరారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్వయంగా వారిని బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, ఇతర పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువ నాయకులు:మధుకర్ రెడ్డి (బి జె పి)నాగరాజు(కాంగ్రెస్),, రాంప్రసాద్, అజయ్ కాంత్ రెడ్డి, మహేష్ యాదవ్(కాంగ్రెస్),, అనిల్(కాంగ్రెస్),, సుమన్, వికాస్, అఖిలేష్, భగత్, రవి, సన్నీ కుమార్, దినేష్ కుమార్, రంజన్, బిబిన్, సుధాం(బి జె పి) మల్లయ్య, వీర రాజు(కాంగ్రెస్),, పెద్దిరాజు(కాంగ్రెస్),, సత్తిబాబు(కాంగ్రెస్),, వంశీ, మనోజ్, మనోహర్, బబ్లు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి, ప్రజాహితం కోసం పనిచేస్తున్నది. యువత భాగస్వామ్యం తో పార్టీ మరింత బలపడుతుందన్నారు. పార్టీలో చేరిన యువ నాయకులు గౌతమ్ నగర్ లో ప్రజలకు సేవ చేయడానికి అంకితభావంతో ముందుకు సాగుతారని ఆశిస్తున్నామన్నారు.

# మీర్ ఆలమ్ కేబుల్ బ్రిడ్జి, ఐకానిక్ పార్కు ఏర్పాటుకు తమ భూములను ఇవ్వం

## పార్కు నిర్మాణానికి జూపార్కు లోని ప్రభుత్వ స్థలాన్ని వాడుకోవాలి

## తమ ప్లాట్లను కాపాడుకోవడానికి న్యాయ పోరాటం చేస్తాం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మీర్ ఆలం చెరువు పరిసర బస్తీల ప్రజలు

బుద్వేల్, సెప్టెంబరు 13 (నమస్తే ఉదయం): మీర్ ఆలం ట్యాంక్ కేబుల్ బ్రిడ్జి కు అనుసం దానంగా నిర్మించనున్న ఐకానిక్ పార్కు ప్రాజెక్టు కోసం తమ స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని విరమించుకోవాలని శివరాంపల్లికి చెందిన బిల్డింగ్ అండ్ ల్యాండ్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. శనివారం న్యూ డీసెంట్ కాలనీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడారు. మీర్ ఆలం చెరువు పై తీగెల వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఈ తీగెల వంతెన ను చింతల్మెట్ నుంచి బెంగుళూరు – హైదరాబాద్ జాతీయ రహదారికి కనెక్ట్ చేస్తు రూ. 430 కోట్లతో నిర్మిం చనున్నారన్నారు. బ్రిడ్జీకి అనుసంధానంగా నాలుగు ఐకానిక్ పార్కుల నిర్మాణం కోసం 55 ఎకరాల ప్రైవేటు స్థలాన్ని నష్టపరిహారం చెల్లించి స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం సర్వే జరుపుతున్నదన్నారు. 55 ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే రెండు వేలకు పైగా కుటు ంబాలు రోడ్డున పడతాయన్నారు. గత 25 సంవత్సరాలుగా అన్ని శాఖల అనుమతులతో ఇళ్లను నిర్మించుకుని ఉంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐకానిక్ పార్కుల పేరుతో తమ భూములను లాక్కుంటే ఎలా అని ప్రశ్నించారు. పార్కుల కోసం జూపార్కులో ఉన్న స్థలాలను తీసుకుంటే ఎవరికి ఇబ్బందులు ఉండవన్నారు. ప్రజలు తమ ఇళ్లను కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ హిదాయతుల్లా ఖాన్, ఆయూబ్ ఖాన్, జావేద్, కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యశాఖ మహిళా సంఘాలకు ప్రభుత్వం చేయూత: మంత్రి గడ్డం వివేకానంద



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం) : ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ జిల్లాలోని మత్స్యశాఖ మహిళా సంఘాలకు చేయూత అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ లతో కలిసి మత్స్యకారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఇందిరా మహిళా శక్తి పథకం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు ఇతర కార్యక్రమాల ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో మత్స్యశాఖ మహిళా సహకార సంఘాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ప్రతిపాదిత మహిళా సహకార సంఘాన్ని తెలంగాణ సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 132 సంఘాలు నమోదు అయి ఉన్నాయని, సంఘ సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే ప్రభుత్వం 5 లక్షల రూపాయల వరకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో మత్స్యకారుల మహిళా సంఘాలకు ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, అధికార యంత్రాంగం సమన్వయంతో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం 134 మంది మత్స్యకార సహకార సంఘ సభ్యులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రబీ సిఎంఆర్ లక్ష్యాలను అక్టోబర్ 31లోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నమస్తే ఉదయం) : 2024-25 రబీ సీజన్ కు సంబంధించిన సిఎంఆర్ లక్ష్యాలను అక్టోబర్ 31వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సిఎంఆర్ లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 2024-25 రబీ సీజన్ కు సంబంధించిన సిఎంఆర్ లక్ష్యాలను అక్టోబర్ 31వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యాన్ని ప్రతి రోజు మిల్లింగ్ చేసి సిఎంఆర్ చేయాలని, గడువులోగా సిఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయాలని, పూర్తి చేయని యెడల రైస్ మిల్లులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733